సూర్య
నవ దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం । 10 । సెప్టెంబర్ । 2024 । పేజీలు : 10




తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై

## స్పీకర్ వెంటనే విచారణ చేసి నిర్ణయం తీసుకోవాలి

మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

2 లో






రోగుల పాలిట యమపాశాలుగా మారుతున్న

## గ్రామీణ వైద్య కేంద్రాలు

అవగాహన లేక ఇష్టారాజ్యంగా

వైద్య చికిత్సలు అందిస్తున్న ఆర్ఎంపీలు

వైద్యం వికటించి లావణ్య అనే మహిళ మృతి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తనిఖీల్లో వెల్లడైన నిజాలు



2 లో

# రైతులపై రాజకీయాలు వద్దు

అర్హత కలిగిన రైతులకు

రుణమాఫీ చేస్తాం: మంత్రి శ్రీధర్ బాబు

కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు న్యాయం

కాటూరం, సెప్టెంబర్ 09, మేజర్ సూర్య న్యూస్: అర్హత కలిగిన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మండలంలోని గంగారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ రుణమాఫీ పై కావాలనే బి ఆర్ ఎస్ శవ రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. సాంకేతికమైన ఇబ్బందులతో బ్యాంకులలో జరిగిన పొరపాటులతో ప్రభుత్వం పై మిగతా 2లో..



# ఆత్మహత్యా మహా పాపం



గీసుగొండ సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య) రామకృష్ణ పరమహంస బోధనల ప్రకారం ఆత్మహత్య అనేది అతి నీచమైన పాపమని, తనను తాను చంపుకునే మనిషి తప్పకుండా ఈ ప్రపంచానికి మళ్లీ తిరిగి వచ్చి అందులోని దుర్భరమైన బాధల్ని అనుభవించవలసి ఉంటుందని తెలిపారు. మనదేశంలో రోజురోజుకు ఆత్మహత్యలు విపరీతంగా పెరుగుతూ ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం మానసిక ఆందోళన ( డిప్రెషన్) అని అన్నారు. తెలంగాణలో ఆత్మహత్యల సంఖ్య విపరీతంగా పెరుగుతూ ఉందని తెలిపారు.

### ఆత్మహత్యలకు గల కారణాలు:-

1.మానసిక కారణాలు:
సిగ్మండ్ ఫ్రైడ్ ప్రకారం మనం కోరుకున్నది దూరమైనప్పుడు కలిగే ఆవేశం ,ఆక్రోషం మన బ్రతుకు మనుగడను ప్రశ్నిస్తాయి జీవితంలో జరిగిన చేదు అనుభవాలు , నిరాశనిస్తరులు ఊహలకు, వాస్తవానికి మధ్య వ్యత్యాసం ఆత్మనుతతో ఆత్మహత్యలు ఎక్కువగా చేసుకుంటారు.

2.భౌతిక కారణాలు:-
మెదడులో రసాయన పదార్థాల సమతుల్యత లోపించడం ముఖ్యంగా 'సెరటోనియస్' అనే హార్మోన్స్ తగ్గడం.

3.జన్యుపరమైన కారణాలు:-
వంశపారంపర్యంగా ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలలో మళ్లీ వారి పిల్లలు ఆత్మహత్యలు చేసుకుని మరణించినట్లు మానసిక నిపుణులు కనుగొన్నారు.

4.సాంఘిక కారణాలు:-
బీదరికం, నిరుద్యోగిత ,ఒత్తిడి ఉమ్మడి కుటుంబాల విచిన్నం అనారోగ్యం ,ఆధ్యాత్మికత ఆలోచన లోపించడం, యుద్ధాల వల్ల మరణించే వారి కంటే ,ఆత్మహత్యలవల్ల మరణించే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా 40 సెకండ్లకు ఒకరు ఆత్మహత్య చేసుకుని చనిపోతున్నారు.2004 సంవత్సరంలో సెప్టెంబర్ 10 తేదీన ఆత్మహత్యల వ్యతిరేక దినోత్సవం గా అసోసియేషన్ ఫర్ సూసైడ్ ప్రివెన్షన్ ప్రకటించారు.ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 10వ తేదీని ఆత్మహత్యల వ్యతిరేక దినోత్సవం గా జరుపుకుంటారు.

### ఆత్మహత్య మరణాలను పట్టించుకోని ప్రభుత్వాలు:-

భారతదేశంలో ప్రతి 20 మందిలో ఒకరు డిప్రెషన్ తో బాధపడుతున్నారని జాతీయ మానసిక ఆరోగ్య సంస్థ ఎన్.ఎం.హెచ్.ఎస్ ప్రకటించారు.మానసిక సమస్యలతో మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారు. దీనితో రాష్ట్రంలో అనేకమైన నేరాలు, ఘోరాలు బాగా పెరుగుతున్నాయి భారతదేశంలో ప్రస్తుతం మానసిక ఆరోగ్యం కొరకు వెచ్చిస్తున్నది బడ్జెట్లో చాలా తక్కువ సుమారు 0. 06% మానసిక ఆరోగ్యం గురించి ప్రభుత్వము కేటాయిస్తుంది.

### ఆత్మహత్యల నివారణ చర్యలు:-

'చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదు '.ఎవరైనా మూడీగా ఉంటే, విరక్తిగా మాట్లాడుతూ ఉంటే, ఆత్మహత్య ఆలోచనలు ఫ్వెలిబుచ్చుతుంటే వెంటనే మానసిక వైద్యుని దగ్గరికి నిస్సంకోచంగా తీసుకొని వెళ్ళాలి.కుటుంబ సభ్యులు ,స్నేహితులు డిప్రెషన్ నందు ఉన్న వారిపట్ల ప్రేమాభిమానాలు చూపించాలి.ఆధ్యాత్మిక గ్రంథాలను చదివించాలి ,ఆధ్యాత్మికతను బోధించే గురువుల దగ్గరికి తీసుకొని వెళ్లాలి ,సత్సంగత్యాన్ని పెంపొందిం చాలి. రామకృష్ణ మఠం 'ప్రచురించిన యువతా మేలుకో పుస్తకం' తో పాటు ఇతర వ్యక్తిత్వ వికాస పుస్తకాలను చదివించాలి. మానసిక నిపుణుల సూచనలను వినిపించాలి.రాష్ట్రంలో, దేశంలో ఆత్మహత్యలను నివారించుటకు సేవలు అందిస్తున్న సంస్థల నుండి సేవలు పొందాలి అట్టి హెల్ప్ లైన్ నంబర్స్ అందుబాటులో ఉన్నాయి.

1. కిరణ్ దేశవ్యాప్తంగా పని చేసే సేవా సంస్థ హెల్ప్ లైన్ నెంబర్:18 00590019.
2. ఆసరా కౌన్సిలింగ్ సెంటర్ హెల్ప్ లైన్ నెంబర్:9820466726.
3. రోష్ని హెల్ప్ లైన్ నెంబర్:040-66202000,040-66202001.
4. వన్ లైఫ్ హెల్ప్ లైన్ నెంబర్:7893078930.

స్వామి వివేకానంద తెలిపిన నీతి బోదనలో ప్రపంచంలో పాపమంటూ ఉంటే అది భయమేనని కాబట్టి దేనికి భయపడద్దని.నీ పైన నీకు విశ్వాసం ఉంచుకోవాలని, పరిస్థితులు ఎప్పటికీ ఒకేలా ఉండవని, మారుతూ ఉంటాయని,సహనంగా ఉంటూ ధైర్యంగా ఉంటే ఎడారిలో కూడా పూలు పూయించవచ్చు అని స్వామి వివేకానంద బోదించినట్లు తెలిపారు. కనిపించే కనిపించని కష్టములను దాటుకుంటూ ముందుకు వెళ్దాం ,నిరాశ, నిస్పృహలలో ఉన్న యువతను బ్రతికించుటకై దేశ శ్రేయస్సు ముఖ్యం అనుకునే అందరం మేల్కొని, దేశంలో ఆత్మహత్యలు జరగకుండా యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, వారిని ధైర్యవంతులైన యువతగా తీర్చిదిద్దుటకు మన వంతు ప్రయత్నం చేద్దాం.

---

# రైతులపై రాజకీయాల వద్దు

మొదటి పేజీ తరువాయి..

బిఆర్ఎస్ రాద్ధాంతం చేస్తుందని పేర్కొన్నారు.ఒక వైపు పకృతి వైపరీత్యం తో ఏర్పడిన అధిక వర్షాలతో వరదలు వచ్చి రాష్ట్రానికి సంబంధించిన కొన్ని ప్రాంతాలలో పెద్ద ఎత్తున నష్ట జరిగిందని పేర్కొన్నారు. స్వయానా ముఖ్య మంత్రి , మంత్రులు, ఎంఎల్ఏ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు చేరువలో ఉంటూ సహాయక చర్యలు చేపట్టి వారిని ఆదుకునే కార్యక్రమం చేస్తున్నారని వివరించారు. ఎప్పుడు లేని విధంగా వరద సహాయ చర్యలకు సంబంధించి పెద్ద ఎత్తున ప్రాణ నష్టం కానీ ఆస్తి నష్టం కాకుండా అధికార యంత్రాంగం అప్రమత్తమై ప్రభుత్వ సూచనల మేరకు యంత్రాంగం ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగిన కుటుంబాలకి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అప్పటి ప్రభుత్వ హయం లో , గత పది సంవత్సరాలలో వరదలు వచ్చిన పంటనష్టం జరిగినా, ఇండ్లు కూలీ పోయినా ఒక్కసారి కూడా నష్ట పరిహారం అందించలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా పంట నష్ట వచ్చిన జిల్లా యంత్రంగంతో పూర్తి స్థాయిలో సర్వే చేపించి, పంట నష్ట పరిహారం చెల్లిస్తామని పేర్కొన్నారు. రాబోయే కాలంలో ప్రతి రైతు కి అండగా ఉంటామని తెలిపారు. ఇలాంటి విపత్తు సమయం లో సహాయక చర్యల్లో పాల్గొనక పోవడమే కాకుండా, ప్రతిపక్షాలు రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. రాష్ట్ర పీసీసీ అధ్యక్ష పదవి బీసీకి చెందిన మహేష్ కుమార్ గౌడ్ ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన ప్రాధాన్యత అని అన్నారు. టీపీసీసీ అధ్యక్షుని నియామకం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ ప్రజల పక్షాన, మంథని ప్రజల పక్షాన ఏఐసీసీ నేత రాహుల్ గాంధీకి, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కు శ్రీధర్ బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గంగారం గ్రామంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, తేప్పల ప్రభాకర్, తెప్పల దేవేందర్, చీమల సందీప్, కడారి విక్రమ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గద్దల రమేష్, జిల్లెల ఓదెలు యాదవ్, కుంభం రమేష్ రెడ్డి , జాడి రమేష్, చిట్టూరి మహేష్ మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

# రోగుల పాలిట యమపాషాలుగా మారుతున్న గ్రామీణ వైద్య కేంద్రాలు

ములుగు, సూర్యా ప్రతినిధి సెప్టెంబర్ 10 (మేజర్ న్యూస్) : ములుగు జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల వెలుస్తున్న ఆర్ఎంపీ కేంద్రాలు రోగుల పాలిట యమపాషాలుగా మారుతున్నాయి. సమస్య ఒకటైతే చికిత్స మరొకదానికి చేస్తూ అవగాహన లేని ఆర్ఎంపీ వైద్యులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ములుగు జిల్లా అబ్బాపూర్ గ్రామానికి చెందిన లావణ్య అనే మహిళ మృతిచెందగా ఈ వార్త అన్ని పత్రికల్లో ప్రచురితమైంది. దీంతో స్పందించిన కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లం అప్పయ్య సోమవారం వైద్య అధికారులు రణధీర్, ప్రసాద్ లతో కలిసి బృందంతో లావణ్య స్వగ్రామమైన అబ్బాపూర్ గ్రామంలో లావణ్య మృతికి కారణం పై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించారు. ఈ విచారణలో విస్మయానికి గురి చేసే నిజాలు బైర్గతమయ్యాయి. లావణ్య గుండె నొప్పితో బాధపడుతూ మలుగులో వైద్యం చేసుకుంది. అధిక మోతాదులో యాంటీబయాటిక్స్, పారాసిటమల్ ఇంజక్షన్లు ఇవ్వడం వల్లే లావణ్య మృతికి కారణమైనట్టు ప్రాథమిక విచారణలో తేలింది. అయితే లావణ్య చికిత్స చేయించుకున్న ఆసుపత్రిలో తనిఖీ చేయగా సదర్ క్లినిక్ లో వైద్యం చేసిన వ్యక్తికి ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకపోవడం వైద్యాధికారులు గుర్తించారు. దీంతో సదరు వ్యక్తికి నోటీసులు జారీ చేశారు. కాగా అవగాహన లేకుండా ఇష్ట రాజ్యాంగ వైద్య చికిత్సలు అందించడం వల్లే ప్రమాదానికి కారణమైనట్టు వైద్యాధికారులు వివరించారు. కాగా లావణ్య ఒక్కదాని విషయంలోనే ఇలా జరగడం లేదని, జిల్లావ్యాప్తంగా నిత్యం ఎంతోమంది ఆర్ఎంపి వైద్యులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ప్రజల నుండి విమర్శలు పెద్ద ఎత్తున వెల్లువెత్తుతున్నాయి. వాజేడు, ఏటూరునాగారం, మల్లంపల్లి సమీప గ్రామాల్లో ఇటువంటి వైద్య చికిత్సలు అందించే ఆర్ఎంపీలు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నారని



ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి అవగాహన లేకుండా వైద్య చికిత్సలు అందిస్తూ ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేస్తున్న ఆర్ఎంపీ వైద్యులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు. ప్రాణాలు పోయాక హడావుడి చేసే కంటే ముందస్తుగానే ఆర్ఎంపీ కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎలాంటి ధ్రువపత్రాలు లేని ఆర్ఎంపీలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

---

# తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు పై స్పీకర్ వెంటనే విచారణ చేసి నిర్ణయం తీసుకోవాలి

## మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

హనుమకొండ సూర్య ప్రతినిధి , సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ బి ఫామ్ పై గెలిచి పార్టీ మారిన నలుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిష్న తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు పై స్పీకర్ విచారణ చేసి త్వరగా నిర్ణయం తీసుకోవాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం హనుమకొండ లో విలేకరుల సమావేశంలో వినోద్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన శాసనసభ్యులు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు ల పై శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద ఉన్న పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగిందని పేర్కొన్నారు. సుదీర్ఘమైన చర్చల అనంతరం తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం నాలుగు వారాల లోపు ఈ పిటిషన్ పై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ ను ఆదేశించిందని అన్నారు. బిఆర్ ఎస్ ఇచ్చిన పిటిషన్ పై స్పీకర్ గడ్డం వెంటనే స్పందించి 4 వారాల్లోపు చర్యలు తీసుకోవాలని లేనిచో హైకోర్టు మళ్లీ జోక్యం చేసుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. 2004- 09 తాను హనుమకొండ పార్లమెంటు సభ్యుడుగా ఉన్న సమయంలో పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పని చేసిన అప్పటి ఎంపీ ఆలే నరేంద్ర పై స్పీకర్ సోమనాథ్ చటర్జీ పిటిషన్ వేశామని గుర్తు చేశారు. పార్టీ మారిన సభ్యుల విషయంలో స్పీకర్లు నాన్చుడు ధోరణి తీరుతో తీర్పు ఆలస్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు . శాసన సభ్యులు గాని పార్లమెంట్ సభ్యులు గాని పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటు వేసిన పార్టీ మారిన అనహర్హత వేటు వేయాలని 1985లో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఇలాంటి స్పీకర్లు ఉంటారని అనుకోలేదని అన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జన్మ నాది బ్రతుకంతా దేశానిది

### తెలంగాణ ప్రత్యేక దేశం కావాలని ఆకాంక్షించిన కాళోజి

### వేముల సాంబయ్య గౌడ్




నర్సంపేట సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య):నా గొడవ రచనతో జీవితాన్ని సమాజానికి పంచాడని,జన్మ నాది బ్రతుకంతా దేశానికి అని చెప్పి చాటిచెప్పిన మహాకవి డాక్టర్ కాళోజి నారాయణరావు అని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో కాలోజి జయంతి వేడుకలను ఇంచార్జ్ కమిషనర్ జోనా ఆధ్వర్యంలో కార్యక్రమంలో వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ కాలోజీ నారాయణరావు నిరంతరం పేద ప్రజల పక్షాన గళమెత్తి ప్రజల ఆకాంక్ష నెరవేరాలని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కాంక్ష కోసం పాటుపడ్డాడని అన్నారు. తెలంగాణ ప్రత్యేక దేశం కావాలని 50 సంవత్సరాల క్రితమే కోరుకున్న మహనీయుడని నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గలమెత్తి కలం కదిపిన మహాకవి డాక్టర్ కాలోజి నారాయణరావుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఏఈ రాజేష్ కుమార్ ,శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఆర్ ఐ జూలూరి కావ్య, రజిని, కొట్టే భారతి,ఎర్రం రమేష్, ఇలాసరపు నరేందర్, చంద్రమోహన్ ,డ్యాగల సురేష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో నిలిచిన కవి కాళోజి

### టిపిటిఎఫ్ అధ్యక్షులు యాకయ్య



నెల్లికుదురుసెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ భాషయా సఎంతమంచిగుంటదోప్రపంచానికి తెలియజేసినతెలంగాణ ప్రజల గుండెల్లోనిలిచినకవి కాళోజీ అనిటిపిటిఎఫ్ మండల బాధ్యులు యాకయ్య అన్నారు.సోమవారం మండలంలోని ఆలేరులో టిపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికిపూలమాలవేసి స్మరించు కోనిప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి నిర్వహించరు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శిసంఘ శ్రీనివాస్ తో కలిసిఆయన మాట్లాడుతూ అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలికఅని చెప్పిన కాలోజి కష్టాంలోఉన్న జనాల కోసం తన కలాన్ని వాడి కోసమేమాట్లాడిన వ్యక్తి అని సమాజా అసమాన తలపై పదునైన కవితలను తూటాలుగాపేల్చినప్రజాకవి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు కే.పద్మావతి జిల్లా కౌన్సిలర్,కే.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## గ్రామగ్రామాల్లో తక్కలపల్లి జన్మదిన వేడుకలు



నెల్లికుదురు సెప్టెంబర్ 9(సూర్య )ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు జన్మదిన సందర్భంగాసోమవారంమండలంలోని నరసింహుల గూడెం గ్రామంలోబిఆర్ఎస్ గ్రామ శాఖఅధ్యక్షులు,పిఎసిఎస్ డైరెక్టర్ తండ నరసయ్య ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరంకేక్ కట్ చేసివృద్ధులకు,రోగులకుపండ్లు,బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోఅణగండ్ల రామచంద్రు, రామస్వామి ఉప్పలయ్య,నరసయ్య,వీరన్న,వెంకటమల్లు తదితరులు పాల్గొన్నారు.



## టి.పి.సి.సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన జి.టి.ఏ వరంగల్ జిల్లా అధ్యక్షులు

వరంగల్ సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య)నూతనంగా నియమించబడిన టి.పి.సి.సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను జి.టి.ఏ వరంగల్ జిల్లా అధ్యక్షులు,గోపా వరంగల్ జాయింట్ సెక్రటరీ తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్ వరంగల్ గోపా ప్రతినిధులతో కలిసి మహేష్ కుమార్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో వరంగల్ గోపా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మినారాయణ , ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొమ్మెర కుమారస్వామి , రామగోని సుధాకర్ ,అనగాని సదానందం గౌడ్, కోలా రాజేష్ గౌడ్, కల్లెపు కిరణ్ కుమార్ గౌడ్,హన్మకొండ గోపా అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్ , కుమార్ గౌడ్,సూరజ్ గౌడ్, మండ శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## నిరంకుశ, పెత్తందార్లను ఎదిరించిన కాళోజి

### తహసిల్దార్ సత్యనారాయణ



శాయంపేట, సెప్టెంబర్ 9, ( సూర్య న్యూస్ ) : ఆంధ్ర పెత్తందారి, నిరంకుశ పాలనను వ్యతిరేకించిన మహా వ్యక్తి కాలేజీ నారాయణరావు అని తాసిల్దార్ సత్యనారాయణ కొనియాడారు.మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం కాళోజి నారాయణ 110వ జయంతి సందర్భంగా తహసీల్దార్ సత్యనారాయణ తన సిబ్బందితో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ పుట్టుక నీది..చావు నీది.. బ్రతుకంతా దేశానిది.. సమైక్యాంధ్ర పాలకుల పెత్తందారి, నిరంకుశ పోకడల ను ఎదిరించి తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి ఊదిన దిక్కర స్వరం ప్రజాకవి కాళోజి నారాయణరావు అని కొనియాడారు.తెలంగాణ ప్రజలందరు కాళోజి స్ఫూర్తిని పునికి పుచ్చుకొని ముందుకుసాగాలని తాసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతి, ఎమ్మార్వై శరత్ కుమార్, ఆర్ ఐ రమేష్, అచ్చారావు. రికార్డ్ అసిస్టెంట్ సత్యం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాలోజీ నారాయణరావు జయంతి వేడుకలు



చెన్నారావుపేట సెప్టెంబర్ 9 (సూర్య మేజర్ న్యూస్): ప్రముఖ కవి ఘనంగా కాలోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నల్ల శ్రీవాణి, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, ఏపీఓ అరుణ, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ నరేందర్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాధ, టైపిస్ట్ రజిత, పంచాయతీ కార్యదర్శులు శ్యాం ప్రసాద్, రాజు, వీరన్న, జ్యోతి, నరసింహ రాములు, ఆపరేటర్లు సందీప్, రమేష్, ఆఫీస్ సబార్డినేట్లు సారంగం, నీల, తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను సందర్శించిన అధికారుల బృందం



ఇనుగుర్తి, సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను ఉమ్మడి కేసముద్రం మండల ప్రత్యేక అధికారిగా విధులు నిర్వర్తిస్తున్నా మహబూబాబాద్ జిల్లా డిఆర్డిఏ అధికారి మధుసూదన్ రాజ్ సోమవారం రోజున రెవెన్యూ మరియు మండల ప్రజా పరిషత్ అధికారులతో కలిసి సందర్శించారు.ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ జి.జయ తెలిపిన వివరాల ప్రకారం పాఠశాల యొక్క పరిసరాల పరిశుభ్రత,శానిటరీ వ్యవస్థ,బాలికల ఆరోగ్య పరిస్థితులు మరియు సీజనల్ వ్యాధులకు గురి అవ్వకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు అదేవిధంగా హెల్త్ క్యాంపు నిర్వహణకు కావాల్సిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎంపీడీవో ఉదయశ్రీ,ఎంపీఓ హరి ప్రసాద్,ఇనుగుర్తి ఇన్చార్జ్ తాహశీల్దార్ తల్లూరి దామోదర్,పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కాంత్,మధు,ఐలయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ భాష, యాసలకు స్ఫూర్తి కాళోజీ

### ఇంచార్జి ఎంపిడిఓ కమలాకర్



గీసుగొండ సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ భాష,యాసలకు స్ఫూర్తి,సాహిత్యాని కి,సాహితీ సమరానికి నిలువెత్తు నిదర్శనం కాళోజీ నారాయణ రావు అని గీసుగొండ ఇంచార్జి ఎంపిడిఓ కమలాకర్ అన్నారు. సోమవారం గీసుగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కాళోజీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి కార్యాలయ సిబ్బంది పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఇనుగుర్తి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు జయంతి ఉత్సవాలు



ఇనుగుర్తి, సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో కాళోజి నారాయణరావు 110 జయంతి ఉత్సవాలను అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పప్పుల వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ తొలిపొద్దు కాళోజీ అని 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి-అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి.అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని నిజాంకు వ్యతిరేకంగా తీవ్ర స్వరంతో కవితలు రాసి,నిజాం దుష్కృత్యాల్ని తన సహజ శైలిల తూర్పారబట్టిండని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మాజీ ఎంపీటీసీలు పింగిలి రజిత శ్రీనివాస్,మలోతు మంజుల మంగ్యానాయక్,మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య,కార్యదర్శి గండు నాగన్న,అంబేద్కర్ సంఘం నాయకులు గుజ్జునూరి వెంకన్న,పప్పుల వెంకన్న గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.



కంబాలపల్లి గ్రామ చెరువు ముత్తడి

## మరమ్మతు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్(సూర్య): మహ బూబాబాద్ జిల్లా కంబాలపల్లి గ్రామం రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు,చెరువు నీటిమట్టం వివరాలు, జరుగుతున్న పనులు గురించి కలెక్టర్ కు సాగునీటి పరుదల శాఖ అధికారులు వివరించారు, ఈ కార్యక్రమంలో సాగునీటి పారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కోట్టయ్య, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, ఉన్నారు.

## ఎంపిడివో కార్యాలయంలో ప్రజా కవి కాళోజీ జయంతి వేడుకలు

### కాళోజీ జయంతి వేడుక లు నిర్వహించిన ఎంపిడివో నరసింగరావు



తొర్రూరు సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు మండల పరిషత్ కార్యాలయం లో కాళోజీ నారాయణ జయంతి వేడుకల ను ఎం పి డి వో నరసింగరావు నిర్వహిా చారు .కాళోజీ నారాయణ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు వీరి వెంట ఎంపీ ఓ పూర్ణచందర్ గోపాలరావు.వినయ్ కుమార్ ఈజీఎస్.ఈ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు ప్రతి నిత్యం గ్రామాన్ని పర్యవేక్షించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన కలెక్టర్

నెల్లికుదురు సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్(సూర్య): ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకుపూర్తిగా నీటిమట్టమైనగ్రామాన్ని ప్రతినిత్యంప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారంమండలంలోని రావిరాల గ్రామంలోని దెబ్బతిన్నగృహాలన్నింటిని వారికి అందిస్తున్న సేవలనుప్రత్యక్షంగా పరిశీలించి తగు సూచనలు చేశారు.గ్రామంలోనిఅంగన్వాడి కేంద్రాన్ని,పాఠశాలలో సందర్శించిపిల్లలకి అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా శానిటేషన్, తాగునీరు, విద్యుత్ సౌకర్యం,వైద్య శిబిరాలు నిరంతరంఅందుబాటులో ఉండాలని





అన్నారు.సీజనల్ వ్యాధులుప్రబలకుండాముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు.వైద్య శిబిరాన్ని పరిశీలించి ఇప్పటివరకుఎంతమందికి పరీక్షలు నిర్వహించారనిఅడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.గ్రామం పూర్తిస్థాయిలోసర్దుబాటు అయ్యేవరకు అన్ని శాఖలసిబ్బంది సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఊరి చెరువు కట్ట వెంటనేమరమ్మతులు చేయాలనిఇరిగేషన్ అధికా రులను ఆదేశించారు.వరదల్లో కొట్టుకుపోయిన కరెంటు స్తంభాలు విరిగిపోయిన వాటినిపునరుద్ధరించాలని విద్యుత్ అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలోడివిజన్ అధికారినరసింహారావు,మండల ప్రత్యేక అధికారిమరియన్న, తహసిల్దార్ కోడిచింతల రాజు,ఎంపీడీవో బాలరాజు,మెడికల్ ఆఫీసర్ నందనాదేవి,పంచాయతీ కార్యదర్శి అరుణ,ఎమ్మెల్ హెచ్ పి సరిత,సూపర్వైజర్ షాహిన్,ఏఎన్ఎం యశోద,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### ఇంటింటి జ్వరము సర్వేను మరియు పరిసరాల పరిశుభ్రతను పరిశీలించిన సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్(సూర్య): సోమవారం కంకర బోర్డ్ సబ్ సెంటర్ ఇందిరా నగర్ కాలనీ మరియు సబ్ సెంటర్ కృష్ణ కాలనీ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ ఓల్ రైల్వే గేట్ నందు నిర్వహించిన ఇంటింటి జ్వరస్ సర్వేను మరియు పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఇంటిని సందర్శించి జ్వరము ఉన్నచో టాబ్లెట్స్ ఇవ్వాలని అలాగే చెత్త చెదారాలను ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలపడం జరిగింది అలాగే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న గుడిసెలను సందర్శించి అందరిని పరీక్షించి






మందులను ఇవ్వడం జరిగినది అలాగే పక్కన ఉన్న మురికి గుంతలలో తిమోపస్ మరియు బ్లీచింగ్ పౌడర్ అలాగే ఆయిల్ బాల్స్ వేయాలని సూచించడం జరిగింది అక్కడ ప్రజలందరికీ ఆరోగ్య సూత్రాలను బోధించడం జరిగినది గుడిసె వాసులకు వరదల వల్ల జాగ్రత్తగా ఉండాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి నితిన్ ఏ ఏ ఎన్ ఎం లు లలిత అశ్విని ఆశలు రమ మాధవి మహేశ్వరి మమత మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలను చైతన్యపర్చిన ప్రజాకవి కాళోజీ

### బన్న అయిలయ్య - విశ్రాంత ఆచార్యులు

### ఎల్.బి కలశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

వరంగల్ సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపర్చిన ప్రజాకవి, సామాజిక ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు అని బన్న అయిలయ్య అన్నారు. సోమవారం ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా వరంగల్ లోని లాల్ బహదూర్ కళాశాలలో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బన్న అయిలయ్య కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మాండలికంలో సామాజిక రచనలు చేస్తూ తెలంగాణ ప్రజలను సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని, ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదుతో గౌరవించిందన్నారు.ప్రజలు ఎక్కడ చైతన్యం అయితే అక్కడ



నేనుంటానని కాళోజీ అన్నారని గుర్తు చేశారు.తెలంగాణ ఉద్యమాల్లో క్రియాశీలకమైన పాత్ర పోషించాడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా కాళోజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భావితరాలకు ఆయన స్ఫూర్తిని అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కలశాల ప్రిన్సిపాల్ అరుణా దేవి,తెలుగు విభాగం అద్యక్షులు ఉమ్మగోని శ్రీనివాస్, అధ్యాపకులు యాకయ్య ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్: ప్రజావాణిలో స్వీకరించిన అర్జీల ను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి , ఆర్డీవో కృష్ణ వేణి,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి గార్లు పాల్గొని ప్రజల నుంచి వివిధ సమస్యల పై వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 80 రాగా వాటిని





సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూ సంబంధిత సమస్యలు, కుటుంబ సమస్యలు తదితర సమస్యల పైన దరఖాస్తులు వచ్చాయని వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించి ప్రజలకు ప్రభుత్వం పై నమ్మకం కలిగించేలా చూడాలన్నారు. వచ్చిన దరఖాస్తులో ఎక్కువగా రెవెన్యూ శాఖ నుండి 34, ఇడిఎస్సి కార్పొరేషన్ నుండి 17 , మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కాళోజి సాహిత్యం తెలంగాణ సమాజాన్ని ప్రభావితం చేశాయి

### కాళోజి జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ సూర్య :కాళోజి సాహిత్యం తెలంగాణ సమాజాన్ని ప్రభావితం చేశాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. కాళోజి జయంతిని పురస్కరించుకుని సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కాళోజి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళోజి జయంతిని ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించినట్లు తెలిపారు. కాళోజి సామాన్య నిరాడంబర





జీవితం గడిపారని అన్నారు. స్వతంత్ర భారత పోరులోనూ, తెలంగాణ ఉద్య మంలోనూ ఎంతో చురుకుగా పాల్గొని జైలుకు వెళ్లారని అన్నారు. ఎమర్జెన్సీని ప్రశ్నిస్తూ కవితలు రాసిన ఏకైక వ్యక్తి కాళోజినేనని తెలిపారు. . నిత్య సత్యవాక్యాలు ఆయన కవిత్వంలో ఎన్నో ఉన్నాయని, సాగిపోవుటే బ్రతుకు, ఆగిపోవుటే చావు అని, ఉదయం కానే కాదనుకోవడం నిరాశ, ఉదయించి అట్లాగే ఉండాలనుకోవడం దురాశని హెచ్చు తగ్గులున్న చోట చచ్చిపోవు సమభావం, సమభావం లేని చోట సామ్యవాదం అవుత ఇలాంటి మాటలు ఎన్నో అధికార దాహాన్ని, రాజ్యకాంక్ష వంటి ప్రజల గొడవలన్నీ నా గొడవలని అన్యాయాన్ని ఎదిరిస్తూ ప్రతి ఒక్కరి గుండెల్లో స్వేచ్ఛ పతాకాన్ని ఎగరేయాలని పరితపించిన ప్రజాకవి కాళోజి నారాయణ రావు అని తెలిపారు. మనిషిని కేంద్రంగా చేసుకొని, బతుకులు ఆధారం చేసుకుని రాసిందే ఆయన కవిత్వమని, తన మరణానంతరం పార్థివదేహాన్ని వరంగల్ కాకతీయ వైద్యకళాశాల విద్యార్థుల ఉపయోగం కోసమే దానం చేసిన గొప్ప వ్యక్తి కాళోజి నారాయణ రావు అని కొనియాడారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



పరకాల, సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్: పరకాల ఎంపిడిఓ కార్యాల యంలో కాళోజి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పరకాల ఎంపిడిఓ పెద్ది అంజనేయులు కాళోజి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ పెద్ది అంజనేయులు మాట్లాడారు. కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ, ఏపిఓ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి విద్యుత్ మీటర్ కు దరఖాస్తు చేసుకోండి

### వేలేరు మండల విద్యుత్ శాఖ ఏఈ కుమారస్వామి



వేలేరు సెప్టెంబర్ 09 సూర్య న్యూస్ : ప్రభుత్వ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని వేలేరు మండల విద్యుత్ శాఖ ఏఈ కుమారస్వామి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకంలో భాగంగా ఇల్లు నిర్మించుకుని విద్యుత్ మీటర్ లేని నిరుపేదలకు కేవలం జి ఎస్ టి తో కలిపి రూ.938లకే కరెంట్ మీటర్ అందిస్తుందని అన్నారు. బిపిఎల్ కిందకి వచ్చే వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మీ సేవకు వెళ్లాల్సిన అవసరం లేదని, చలాన కట్టాల్సిన పనిలేదన్నారు. దరఖాస్తు చేసుకునేవారు ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకుని సంబంధిత దగ్గర్లో కల సబ్ స్టేషన్ లోని కార్యాలయానికి వెళ్లి డబ్బులను చెల్లించి రశీదు తీసుకుంటే విద్యుత్ అనుమతి సదుపాయం కల్పిస్తామన్నారు. ఈనెల 17న ప్రారంభమయ్యే గృహ జ్యోతి పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధించిన పూర్తి వివరాలకు సబ్ స్టేషన్ కార్యాలయ సహాయక ఇంజనీర్ ను సంప్రదించాలని సూచించారు.

## రాష్ట్ర స్థాయి ప్రజావాణి కార్యక్రమం బుధవారానికి వాయిదా

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 09 ,మేజర్ న్యూస్: హైదరాబాద్ మహాత్మా బాపు రావు పూలే ప్రజా భవన్ లో ఈ నెల 10వ తేదీ అనగా మంగళవారం జరిగే రాష్ట్ర స్థాయి ప్రజావాణి కార్యక్రమం బుధ వారానికి వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ ప్రజాభవన్ లో 16వ ఆర్థిక సంఘం సమావేశాలు జరుగుతున్నందున మంగళవారం నాడు నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం బుధవారానికి వాయిదా వేసినట్లు చెప్పారు. ఈ మార్పును వరంగల్ జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి , సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్, ఇతర అధికారులు వినతులను స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి 92 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ నారాయణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





## విశ్రాంత నిట్ ప్రొఫెసర్ కి 'అనంతయానం' బహూకరణ

కొత్తగూడ సెప్టెంబర్ 09 (మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం రోజు జరిగిన జనవిజ్ఞాన వేదిక జిల్లా మహాసభకు వరంగల్ నిట్ ప్రొఫెసర్, జె జె వి రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ కె. లక్ష్మారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీల సమస్యలు సవాళ్లుగా, వారి సంస్కృతి సంప్రదాయాలు శాస్త్రీయతకు దగ్గరగా ఉన్నటువంటి విషయాలను విశ్లేషిస్తూ, ఆదివాసీ రచయిత గుమ్మడి లక్ష్మీనారాయణ రాసిన అనంతయానం పుస్తకాన్ని రాష్ట్ర జన విజ్ఞాన వేదిక కార్యదర్శి ప్రొఫెసర్ లక్ష్మా రెడ్డికి బహూకరించారు. రచయిత లక్ష్మీనారాయణను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జె.వి.వి జిల్లా బాధ్యులు తడకమళ్ల బ్రహ్మం, లింగంపల్లి దయానంద్, వనప్రేమి ఆక్టివిస్ట్ పుల్సం సాంబయ్య, గట్టు వేణు, జోగ సంపత్, చాపల సంపత్ పాల్గొన్నారు.

# కనీస మరమ్మత్తులకు నోచుకోని

# గుంటి చెరువు బ్రిడ్జి

ఇనుగుర్తి, సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్(సూర్య): ఇనుగుర్తి మండలం కేంద్రం నుండి లాలుతండా మీదుగా అన్నారం వెళ్ళే రోడ్డు మార్గంలో గల గుంటి చెరువు సమీపంలోని బ్రిడ్జి గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు కుంగిపోయి రాకపోకలు నిలిచిపోయిన విషయం తెలిసిందే.ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సంఘటన స్థలాన్ని పరిశీలించి వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించిన కనీసం ఆ బ్రిడ్జిని పట్టించుకునే నాథుడే లేడు.గ్రామస్థుల,వాహనదారుల రాకపోకలు నిలిచిపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలను పట్టించుకోని అధికారులు

గుగులోత్ నరేందర్,మాజీ ఉపసర్పంచ్(లాలు తండా)



గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి బ్రిడ్జి ఇరువైపుల భాగం కుంగిపోయి రాకపోకలకు అడ్డంకిగా మారింది.ఇనుగుర్తి నుండి అన్నారం వెళ్ళడానికి ఇదే ప్రధాన రహదారి కావడంతో వేరే మార్గం లేక గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.కొత్త బ్రిడ్జి నిర్మిస్తే అందరికీ ఉపయోగపడుతుంది.కాని బ్రిడ్జి నిర్మించే వరకైనా తాత్కాలిక మరమత్తుల



పనులు చేసి వాహనదారులకు,లాలుతండ గ్రామ ప్రజలకు ఇబ్బంది కలగకుండా వాహనాలు నడిచే విధంగా చూడాలి.

# కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్లో వినూత్న కార్యక్రమం

### తెలంగాణ సాంప్రదాయక వంటల ప్రదర్శన

కేసముద్రం, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా సోమవారం తెలంగాణ భాషా దినోత్సవం పురస్కరించుకొని కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వినూత్నంగా తెలంగాణ రాష్ట్రంలో వివిధ సందర్భాలలో ఉపయోగించే సాంప్రదాయక వంటకాలను,పిండి వంటల ప్రదర్శన నిర్వహించారు. ఇందులో భాగంగా మడుగులు,కట్ట గారెలు, సకినాలు, గవ్వలు, చెకోడీలు, గరిజలు, సత్తి పిండి, నువ్వుల పిండి, పల్లీల పిండి, పజ్జొన్న గడక, రాగి జావా, జొన్న రొట్టెలు, గోంగూర పచ్చడి, పెరుగు పులుసు,వెల్లుల్లి కారం, సల్ల చారు, సర్వ పిండి, పులిహోర, కారపూస తదితర పిండి వంటలను ప్రదర్శించారు.






మొదటగా ప్రజాకవి కాళోజి నారాయణ రావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలుగు భాషా దినోత్సవం ను పురస్కరించుకొని కాళోజీ జీవిత చరిత్ర మీద పిల్లలకు వ్యాసరచన, చిత్రలేఖనం, తెలుగు ప్రతిభ పరీక్ష, శతక పద్యాల పోటీ, ఉపన్యాసం పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ కు కాళోజి చేసిన సేవలు, ఉద్యమం లో ఆయన పాత్ర, కవితల ద్వారా తెలంగాణ సమాజం ను కాళోజి ఉత్తేజ పరిచిన తీరు విద్యార్థుల కు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండెల రాజు మాట్లాడుతూ.. విద్యార్థులు కాళోజి లా ప్రశ్నించే తత్వం అలవార్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు ఆగుర్తి సురేష్,లక్ష్మి కుమారి,సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐ రాజేష్ రెడ్డి

చెన్నారావుపేట సెప్టెంబర్ 9 (సూర్య మేజర్ న్యూస్): వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను చెన్నారావుపేటలో ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ రాజేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆయనకు పూల బొకే అందించారు. నిజాయితీతో మండల ప్రజలకు సేవలందిస్తూ పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలను పెంపొందించాలని ఆయన సూచించారు.

### సిద్ధార్థలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



చెన్నారావుపేట సెప్టెంబర్ 9 (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో ప్రజా కవి కాళోజీ నారాయణరావు 110వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి కాళోజి నారాయణ రావు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా కవిగా పౌర హక్కుల ఉద్యమ నేతగా సమాజానికి నిత్యం చైతన్య పరిచిన మహోన్నతమైన వ్యక్తి కాళోజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, జక్కుల జగదీశ్వర్, మేడి రమేష్ గౌడ్, ఆలుగోజు వీరాచారి, నవీన్, శ్రీనివాస్, విష్ణు, జున్నుతుల కవిత, రజిత, పద్మ, దివ్య, జ్యోతి, స్రవంతి, శ్రావణి, పాల్గొన్నారు.

## రమేష్ సేవలు ప్రశంసనీయం

నెక్కొండ సెప్టెంబర్ 09: ఆర్థికంగా చదువుకోలేని విద్యార్థులను గుర్తించి వారిని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చేర్పించి అండగా నిలుస్తున్న గురుకుల విద్యాలయాల తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర సలహాదారులు గడ్డం రమేష్ సేవలు ప్రశంస నీయమని గౌరెడ్డి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ గణేష్ అన్నారు. ఇటీవల జాతీయ అవార్డు అందుకున్న రమేష్ ను సోమవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ గణేష్ అధ్యాపకులు రంగనాథ్ తదితరులు శాలువా కప్పి సత్కరించారు. అసలే బడికి పోనీ మధ్యలో బడి మానేసిన చిన్నారులను పాఠశాలల్లో చేర్పించేందుకు రమేష్ నిరంతరం శ్రమిస్తూ ఉండడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గురుకుల విద్యాలయాల సంస్థలో పనిచేస్తున్న అధ్యాపకులు తనపై చూపిస్తున్న అభిమానానికి ధన్యవాదములు తెలిపారు. ఎందరో వెనుకబడిన విద్యార్థులకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో, వెనుకబడిన తరగతుల పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్య అందించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు.



## వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి

# అధికారులు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ సూర్య:సమస్య పరిష్కారానికి ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు హాలులో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులు స్వీకరించి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో





కూడిన 25 దరఖాస్తులు ప్రజావాణిలో వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును పరిష్కరానికి చర్యలు తీసుకునేందుకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి నుండి జిల్లాకి సంబంధించి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు అలాగే జిల్లాస్థాయిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలక్టర్ విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరద పరిస్థితులను

# ఎప్పటికప్పుడు పర్యవేక్షించండి

### టెలికాన్ఫరెన్స్ లో అధికారులను ఆదేశించిన

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ సూర్య:ప్రభుత్వ యంత్రాంగం లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తూ వరద పరిస్థితులను పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఇరిగేషన్ అధికారులతో భారీ వర్షాలు, వరద సహాయక చర్యలపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన మేరకు జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాం గం వరద సహాయక చర్యలను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గడిచిన కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ఎలాంటి సంఘటనలు జరుగకుండా పటిష్ఠ పర్యవేక్షణ చేసారని అభినందిస్తూ వర్షాలు పూర్తిగా తగ్గే వరకు చర్యలు కొనసాగించాలని అన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి మురుగునీటి నిల్వలు లేకుండా పరిశుభ్రం చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. కాళేశ్వరానికి ఎగువ నుండి వరద వచ్చే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని మండలాల మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి నారాయణరావు అంతటి గొప్ప వ్యక్తిగా

# గుర్తింపు పొందుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### కాళోజికి ఘన నివాళులు

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్: కాళోజి నారాయణ రావు అంతటి గొప్ప వ్యక్తిగా గుర్తింపు పొందుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. కాళోజి నారాయణ రావు జయంతి సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలు కాళోజి చిత్ర పటానికి





పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కాళోజి నారాయణ రావు జయంతి సందర్భంగా శుభాకాం క్షలు తెలిపారు. కాళోజి నారాయణ రావు పుట్టుక నీది చావు నీది... బతుకు అంతా సమాజానిది అని వారు మాట్లాడిన మాటలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు.

### తీవ్ర వర్షాభావం నేపథ్యంలో మల్హర్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా సబ్ కలెక్టర్ మాయాక్ సింగ్ అధికారులకు ఆదేశం



మల్హర్, సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య: ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ మల్హర్ మండలంలో సోమవారం రోజున పర్యటించారు. ఈ సందర్భంగా వల్లెంకుంట గ్రామంలోని ఊర చెరువుని సందర్శించి నీటిమట్టం పెరిగే సూచనలు ఉన్నాయని పరిసర ప్రాంతాల్లో గల ప్రజలను మండల అధికారులు పగడ్బందీ చర్యలతో తగు సూచనలు అందించాలని వారిని ఆదేశించారు వారి వెంట తహసిల్దార్ రవికుమార్ పంచాయతీ కార్యదర్శి సాయి చరణ్ తదితరులు ఉన్నారు.

# ఆర్ఎంపి, పీఎంపీలపై దాడులను ఆపాలి

### ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేత

### అంబేద్కర్ సెంటర్ నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు

### భారీగా శాంతియుత ర్యాలీ

నర్సంపేట సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపి,పీఎంపీలపై వైద్య ఆరోగ్య శాఖ,మెడికల్ కౌన్సిల్ దాడులు ఆపివేయాలని గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు, నర్సంపేట డివిజన్అధ్యక్షుడు స్వామినాథ్ కోరారు.ఇటీవల కొన్ని నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపి,పీఎంపీలపై అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేశారని, అందుకే నిరసనగా నర్సంపేట డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల ఆర్ఎంపి,పీఎంపీలు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రథమ చికిత్స చేస్తూ ఆపదలో ఆదుకుంటున్న ఆర్ఎంపి,పీఎంపీలపై ప్రభుత్వ అధికారులు దాడులు చేయడం



సమంజసమా అని ప్రశ్నించారు.గత ఉమ్మడి రాష్ట్రంలో నర్సంపేట సివిల్ ఆసుపత్రిలో తెలంగాణ పరిధి జిల్లాల ఆర్ఎంపి,పీఎంపీలకు శిక్షణ ఇచ్చారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇస్తామని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు.దాడులకు నిరసనగా ఈ నెల 9 నుండి 12 వరకు గ్రామీణ వైద్య సేవలు నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్య



క్షుడు రమేష్,మండల అధ్యక్షుడు హనుమంత్,నల్లబెల్లి మండల అధ్యక్షుడు చక్రపాణి,చెన్నారావుపేట మండల అధ్యక్షుడు నార్లపురి ఐలయ్య,ఖానాపురం మండల అధ్యక్షుడు శంకరయ్య,,నెక్కొండ మండల అధ్యక్షుడు కుమారస్వామి ,దుగ్గొండి మండల అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాలసదానందం, మధు, నరేష్, జీవన్ ,సుధాకర్, దామోదర్, రఘుపతి, స్వామిగౌడ్,రహీమొద్దీన్,సాంబశివుడు,అనిల్,పాషా, సిరారుద్ధిన్,శ్రీను,కిరణ్, శ్రీధర్ డివిజన్ లోని గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి శ్రీధర్ బాబు

కాటారం, సెప్టెంబర్ 09, మేజర్ సూర్య న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఐటి ,పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మండలంలోని గంగారం గ్రామపంచాయ పరిధిలోని మోడల్ స్కూల్ ను కాటారం సబ్ కలెక్టర్ తో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాలకు సంబంధించి మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు సంబంధించి ఏ సమస్య వచ్చిన వెంటనే తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు విద్యార్థులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్





బాబు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలల్లో, ప్రైవేట్ పాఠశాలల్లో అందిస్తున్న విద్య కంటే మెరుగైన విద్యను ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరిచి ఉన్నతమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబును మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. శ్రీధర్ బాబు వెంట సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, తాసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో అడ్డూరి బాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చికుక్కల స్వైర విహారం

### - 9 మందిని కరిసిన కుక్కలు

### -భయాందోళనలో ప్రజలు



మంగపేట, సెప్టెంబర్ 9, సూర్య (మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గ్రామాల్లో విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలను కరుస్తుండటంతో తీవ్ర గాయాలపాలవుతున్నారు. ముఖ్యంగా పొదుమూరు గ్రామంలో సోమవారం రాత్రి సుమారు నాలుగు గంటల సమయంలో ఎర్రవుల సమ్మయ్య , కొప్పుల లాలయ్య, ఎండీ సైదా, మైతున్ బీ, గోరె తో పాటు పలువురుని కరవడంతో తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే బాధితులను కుటుంబ సభ్యులు మంగపేటలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. కుక్కలు పదుల సంఖ్యలో గ్రామాల్లో తిరుగుతూ ప్రజలను కరుస్తుండటంతో బయటకు రావడానికి సైతం ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# కాళోజి రచనలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

## హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్: కాళోజీ నారాయణరావు రచనలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సెప్టెంబరు 9 సోమవారం కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని నక్కలగుట్ట కాళోజీ సెంటర్ వద్ద వారి విగ్రహానికి కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాకవి శ్రీ కాళోజీ నారాయణరావు రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుక రావడంలో కీలకపాత్ర పోషించిన కాళోజీ చిరస్మరణీయులని అన్నారు. కాళోజి రచనలు ప్రతి ఒక్కరినీ ఆలోచింప చేస్తాయని తెలిపారు. కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతిక దినోత్సవంగా ప్రకటించడం





జరిగిందని, మహనీయులు కాళోజీ నారాయణ రావు జ్ఞాపకంగా వారి జయంతిని భాషా సంస్కృతిక దినోత్సవంగా ప్రకటించి వారికి సముచిత స్థానం కల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అక్షరం ద్వారా లక్షల మందిని కదిలింప చేయవచ్చనే ఆయన ఆలోచనను నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ సమాజానికి సంబంధించిన ఏ సమస్యకైనా స్పందించి సగటు మనిషి తరపున నిలబడి నేనున్నానని ధైర్యం చెప్పిన ఒక ఆత్మవిశ్వాసం, ఒక ఆత్మగౌరవమన్నారు. ఏ ఆలోచన ధోరణికి చెందిన మనిషైనా గౌరవించిన ఆరుదైన వ్యక్తి కాళోజీ నారాయణరావు అని పేర్కొన్నారు. అచ్చమైన మనిషికి నిర్వచనం కాళోజీ నారాయణరావు అని వారి కవితలు సగటు మనిషిని అన్యాయంపై పోరాడేలా చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాళోజి సేవలు చిరస్మరణీయం

## పరకాల ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంతోష్ కుమార్

పరకాల, సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్: కాళోజి సేవలు చిరస్మరణీయమని పరకాల ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం కాళోజి జయంతి ని పురస్క రించుకొని తెలుగు విభాగం ఆధ్వర్యంలో కాళోజి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ కాళోజి తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొని ఒక దిక్సూచిగా నిలిచారని చెప్పారు. ప్రజల బాధలను తన బాధలుగా తలచి తన కలాన్ని ఆయుధంగా చేసుకొని అవినీతి పై పోరాటం చేసిన యోధుడు అన్నారు. అనంతరం డాక్టర్ విజయపాల్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్ . మల్లయ్య, డాక్టర్ రామక్రిష్ణ, డాక్టర్ ఎలిశాల అశోక్, డాక్టర్




భీమ్రావు, డాక్టర్ రమేష్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్. ఈశ్వరయ్య, జగదీష్ బాబు, సమ్మయ్య, మహేందర్, డాక్టర్ పావని, డాక్టర్ కల్పన, డాక్టర్ స్వప్న, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు

## అమృతం లాంటి అమ్మ భాషను ఆదరించాలి

## పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ

చెన్నారావుపేట సెప్టెంబర్ 9 (సూర్య మేజర్ న్యూస్): స్వాతంత్ర్య సమర యోధుడు, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ తెలంగాణ భాషా దినోత్సవాన్ని సోమ వారం మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ కాళోజీ జీవితమంతా వరంగల్ తో ముడిపడి ఉండడం మనందరికి గర్వకారణం అన్నారు. తెలంగాణ వాదాన్ని వినిపించినంత మాత్రాన కాళోజీ తెలంగాణకే పరిమితం కాలేదని, ఒక జాతి పట్ల జరుగుతున్న వివక్షను, అన్యాయాన్ని ఎలుగెత్తిన స్వాభిమానిగా ఆయన్ని ప్రాంతాలకు అతీతంగా అభిమానించారన్నారు.జీవితాంతం ఉద్యమ కవిత్వం వినిపిస్తూ తెలంగాణ ప్రజలలో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలిస్తూ విశ్వజనీన కవిగా అన్ని ప్రాంతాల ప్రజల అభిమానాన్ని చూరగొన్నారన్నారు. విద్యార్థులంతా కాళోజి చరిత్రను తెలుసుకుని ఆయన అందించిన స్ఫూర్తిని పెంపొందించుకోవాలన్నారు.అమృతం లాంటి అమ్మ భాషను అదరించాలని ఆమె కోరారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు చింతకింది సుజాత మాట్లాడుతూ జాతీయ నాయకుల జయంతులను, వర్ధంతులను పాఠశాలలో నిర్వహించడం వల్ల విద్యార్థులలో మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు.ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు మొగిలి మాట్లాడుతూనాది బడి పలుకుల భాష కాదు పలుకుబడుల భాష నామాతృభాష తెలుగు అని ఎలుగెత్తి చాటిన మహానుభావుడు కాళోజీ అన్నారు. తేట తెలుగు భాషకు పూర్వ వైభవం



రావాలని ఆకాంక్షించే వారని తెలంగాణ యాసను వెక్కిరిస్తే కాళోజీ సహించే వారు కాదన్నారు. ఎవరి యాస వారికి గొప్ప అని గట్టిగా చెప్పేవారని,ఇతర భాషలపై మోజుతో మాతృభాషను విస్మరించే వారిని కాళోజీ గొప్పగా హెచ్చరించారని అందుకే ఆయన జయంతి 'తెలంగాణ భాషా దినోత్సవం' ప్రకటించారని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు కాళోజీ జీవితం, మాతృభాష గురించి ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, సంతోష్ కుమార్, శశిధర్, బాలాజీ రావు, సిహెచ్ మాధవి, ఉదయ్ కుమార్, మొగిలి, జి.సుందర్ కె.మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొమ్మారెడ్డి శేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

నెక్కొండ సెప్టెంబర్ 09: నెక్కొండ మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఉద్యమకారుడు, రామాలయ కమిటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి తెలంగాణ ఉద్యమానికి, పార్టీకి అందించిన సేవలు చిరస్మరణీయమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి ,మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన కొమ్మారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మృతదేహాన్ని సోమవారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి పెద్ది స్వప్న సందర్శించి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చంద్రశేఖర్ రెడ్డి కి నివాళులు అర్పించిన వారిలో బిఆర్ఎస్ నెక్కొండ మండల నాయకులు, నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్ , మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్,





వీరభద్రయ్య గారు, సత్యం, భాస్కర్ రెడ్డి, కారింగుల సురేష్ గారు, వెంకట్ రెడ్డి , భద్రయ్య, యూత్ అధ్యక్షుడు బొడ్డుపెల్లి రాజు ,డోలి రవి , మల్రెడ్డి కోటి రెడ్డి, , శ్రీనివాస్,, సంపత్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నేతల నివాళి

నెక్కొండ పట్టణానికి చెందిన కొమ్మారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మృతిచెందగా సోమవారం మృతదేహంపై పిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మండల కాంగ్రెస్ నాయకులు కెవి సుబ్బారెడ్డి ,కుసుమ చెన్నకేశవులు ,ఈదినూరి సాయి కృష్ణ ,శ్రీపాల్ రెడ్డి, పాపిరెడ్డి, విజయ్ కొల్లి రామచంద్రారెడ్డి ,అన్వర్ పాషా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ

మరిపెడ, సెప్టెంబర్ 09,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామంలోని వరద బాధితులకు నిత్యావసర సరుకుల కిట్లులను మరిపెడ డివిజన్ ఫెర్టిలైజర్,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాలం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మరిపెడ డివిజన్ ఏడిఏ విజయ్ చంద్ర, ఏవో వీరా సింగ్ హాజరై.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకేరు వాగు వరదల్లో నష్టపోయిన గ్రామానికి ఆదుకోవాలని తెలియపరచడంతో డివిజన్లో ఉన్న ప్రతి డీలర్లు స్పందించి తమ వంతుగా సహాయంతో బాధితులకు అందజేయడం చాలా సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ డివిజన్ ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉప్పల కృష్ణ,జనరల్ సెక్రెటరీ హరీష్,కోశాధికారి జై.సురేందర్,జాయింట్ సెక్రెటరీ ప్రసాద్,కార్యవర్గ సభ్యులు,గోపాల్ రెడ్డి, వీరారెడ్డి, అంబరీష,



నాగరాజు,రామారావు,గోపీకృష్ణ,రమేష్ రెడ్డి,వెంకన్న,ఉల్లేపల్లి మాజీ సర్పంచులు మద్దోజు వెంకన్న, చిరబోయిన ప్రభాకర్,గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి,మోర చిన్న వెంకన్న,పెద్ద బోయిన శ్రీనివాస్,బొడ్డు వెంకన్న,మద్దోజు మురళీకృష్ణ, తిరుమలరావు ,దాసు,ప్రజలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



## మావో ఆలోచన విధానం ప్రపంచ దేశాలకు దిక్సూచి

కొత్తగూడ సెప్టెంబర్ 09 (మేజర్ న్యూస్ (సూర్య): మార్క్సిజం, మావో ఆలోచన విధానం ప్రపంచ దేశాలకు మార్గదర్శకం ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు మావో 48వ వర్ధంతి సందర్భంగా స్థానిక న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో మావో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ నాయకులు బూర్కా బుచ్చి రాములు మాట్లాడుతూ దోపిడీ అనిచివేతలకు గురవుతున్న పేద ప్రజలకు అండగా ఉంటూ భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా కామ్రేడ్ మావో నిర్మించిన పోరాటం అజరామమని అన్నారు. వ్యవసాయక విప్లవానికి చైనాలో గెరిల్లా సైన్యాన్ని నిర్మించి ప్రజలకు దున్నేవానికి భూమి దక్కాలని ఉద్యమించి కమ్యూనిస్టు రాజ్యాన్ని తీసుకురావడంలో సఫలీకృతుడయ్యాడని కొనియాడారు. భూస్వామ్య పెత్తందారి విధానానికి వ్యతిరేకంగా విప్లవాన్ని నిర్మించి ప్రపంచ దేశాలకు మావో అందించిన ఆలోచన స్ఫూర్తి దాయకమని కొనియాడారు.శ్రమ విలువ శ్రమకు తగ్గ వేతనం దక్కాలని మావో ఆలోచన వెలుగులో నేడు దేశంలో వ్యవసాయ విప్లవం వెలుగులో ప్రతిఘటన పోరాట స్ఫూర్తితో నూతన ప్రజాస్వామిక విప్లవ సాధన కోసం ఉద్యమించాలనివారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వరదలతో నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని నష్టపోయిన ప్రజలకు కనీస సదుపాయాలు కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగంధర్, పిన్నింటి నారాయణరెడ్డి,వెంకన్న, దేవులపల్లి మంగన్న, రామ అక్క, సౌందర్య, రమ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ రాజేష్ రెడ్డిని కలిసిన సంగెం రమేష్




చెన్నారావుపేట సెప్టెంబర్ 9 (సూర్య మేజర్ న్యూస్): ఇటీవల చెన్నారావుపేట నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రాజేష్ రెడ్డిని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్, అమీనాబాద్ సొసైటీ డైరెక్టర్ దొంతరబోయిన కొమ్మాలులు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఆయనకు పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు



కాటారం, సెప్టెంబర్ 09, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .కాళోజి నారాయణరావు చిత్రపటానికి ఎంపీడీవో అడ్డూరి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అడ్డూరి బాబు మాట్లాడుతూ తెలుగు సాహిత రంగానికి ప్రజాకవి కాళోజి చేసిన సేవలు మరువలేనివని, తెలంగాణ ప్రాంతంలోని ఎంతోమంది కవులకు స్ఫూర్తినిచ్చిన దార్శనీకుడు అని కొనియాడారు. తెలంగాణ భాష పరిరక్షణకు కృషి చేయడంతో పాటు తన తన కవిత్వాల ద్వారా ఎంతో మందిని మేల కోల్పారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సుర్నపు సావిత్రి అంతిమయాత్రలో పాల్గొని

# పాడే మోసిన ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన మాజీ వైస్ చైర్మన్, ప్రస్తుత వార్డు కౌన్సిలర్ సుర్ణపు సోమయ్య, సతీమణి కామ్రేడ్ సుర్ణపు సావిత్రి చికిత్స పొందుతూ అపోలో ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు,పార్థివదేహానికి విప్లవ జోహార్లు అర్పించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్.ఎమ్మెల్యే మాట్లాడుతూ కామ్రేడ్ సావిత్రమ్మ మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు, బడుగు బలహీన వర్గాల కోసం తన మాట ఒక తూటగా తన ప్రజాసేవే,జీవితంగా సుర్ణపు సోమయ్య గారి ఆశయాల భాగస్వామిగా వారడిలో అడుగు వేస్తూ ప్రతిక్షణం వారికి చేదోడుగా వాదోడుగా ఉంటూ ప్రజా ఉద్యోగంలో తమకంటూ ఒక మంచి గుర్తింపు పొందినటువంటి దంపతుల మధ్య ఆ యొక్క దేవుడు ఇంత హఠాత్తుగా కామ్రేడ్ సావిత్రమ్మ ని తీసుకెళ్లి పోవడం చాలా బాధాకరమన్నారు.సేవలు ప్రజా జీవితం చివరి స్థాయిగా నిలిచిపోతయని, ఎంతో మంచితనం సంపాదించుకున్నటువంటి సావిత్రమ్మ లాంటివారు ఇకముందు చూడబోమని అన్నారు. సుర్ణపు సోమయ్య కుటుంబంతో ఉన్నటువంటి అనుబంధం గత 15 నుండి 20 సంవత్సరాల నుండి కొనసాగుతుందని ఉమా మురళి నాయక్ మున్సిపల్ చైర్మన్ గా ఉన్నప్పుడుకి ఎంతో చేదోడుగా వాదోడుగా ఉంటూ నిత్యం వారికి సహాయకారాలను అందిస్తూ మంచిలో చెడులో ఉమా మురళి నాయక్ కి వెన్నంటే ఉంటూ ఎనలేని ఐదు సంవత్సరాలు మచ్చ లేకుండా నిజాయితీగా కొనసాగిందంటే అది ఒక్క సూర్నపు సోమయ్య గారి కుటుంబం ద్వారానే అని





వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి ,నాగయ్య గారు సిపిఎం పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్లు అజయ్ సారధి విజయ్ సారధి మహబూబాబాద్ ప్రస్తుత పలు వార్డుల కౌన్సిలర్లు,పోతరాజు రాజు, జిల్లా మైనార్టీ నాయకులు మహమ్మద్ ఖలీల్, వివిధ పార్టీల నాయకులు సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శులు జిల్లా కార్యదర్శులు రాష్ట్ర కార్యదర్శిలు, సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తాదిదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## నివాళులు అర్పించిన మోకుదెబ్బ నాయకులు



నర్సంపేట సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఇటుకాలపల్లి లో ఇటీవల అనారోగ్యంతో బోడిగే కుమారస్వామి గౌడ్ స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆయన స్వగృహంలో కీ.శే. కుమారస్వామి గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుమారస్వామి గౌడ్ కుమారులు కిరణ్ గౌడ్, అశోక్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ లను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్, ఇటుకాలపల్లి గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర ఆనందం గౌడ్, కక్కెర్ల కుమార్ గౌడ్, కట్ల సుధాకర్ గౌడ్, మేరుగు శ్రీనివాస్ గౌడ్, దుపటి మల్లయ్య గౌడ్, కట్ల కనుకయ్య గౌడ్, బూడిద రవీందర్ గౌడ్, బత్తిని అశోక్ గౌడ్, తాళ్లపెల్లి కృష్ణ గౌడ్, మాజీ ఎంపీపీ బూర్గు రవీందర్ గౌడ్, నాలం విజయ్ కుమార్ గౌడ్, బోడిగే వినయ్ కుమార్ గౌడ్,వేముల రవి గౌడ్, మర్ద దేవేందర్ గౌడ్,దుపటి కుమార్ గౌడ్, బత్తిని సాంబయ్య గౌడ్, బోడిగే క్రాంతి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపిలేని వర్షానికి కూలిన ఇంటి గోడ



చెన్నారావుపేట సెప్టెంబర్ 9 (సూర్య మేజర్ న్యూస్): గత కొద్దిరోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షానికి ఇంటి గోడ కూలిన సంఘటన చెరువు కొమ్ము తండా గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఇదే గ్రామానికి చెందిన బోడ ఈర్య అనే వికలాంగుడికి చెందిన పూరి గుడిసె ఇంటి గోడ ఎడతెరిపిలేని వర్షానికి నాని కూలిపోయింది. ప్రభుత్వం బాధితుడి కుటుంబాన్ని ఆదుకోవాలని బిఆర్ఎస్ మండల నాయకులు బోడ బద్దు నాయక్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వాంకుడోత్ శ్రీను, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## టిపియుఎస్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా

# సన్మానం పొందిన సుందర్, గంగాధర్

### అభినందించిన ఉప్పరపల్లి, లింగాపురం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

చెన్నారావుపేట సెప్టెంబర్ 9 (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియూఎస్) వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్భంగా మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయాలజీ స్కూల్ అసిస్టెంట్ గజవెల్లి సుందర్, లింగాపురం ప్రాథమిక పాఠశాల ఎస్జిటి ఉపాధ్యాయులు గంగాధర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. హనుమకొండ సామా జగన్మోహన్ రెడ్డి స్మారక భవనం (ఏబీవీపీ హాల్)లో జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులచే సన్మానం పొందినట్లు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియూఎస్) పిన్నింటి బాలాజీ రావు, తంగళ్ళపల్లి రమణయ్యలు తెలిపారు.గత 21 సంవత్సరాల నుండి టీపీయూఎస్ ఆధ్వర్యంలో ఎలాంటి అప్లికేషన్ లేకుండానే, విశిష్ట సేవలందించిన వారికి





ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను దేశభక్తి, జాతీయ భావం, నైతిక విలువలు పెంపొందించే ఉద్దేశంతో టిపియూఎస్ 1981లో ఆవిర్భవించిందని, రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిందని తెలిపారు.1996లో గజవెల్లి సుందర్, 2001లో గంగాధర్ ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించి, వేలాది మంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దారన్నారు. ఈ సందర్భంగా గజవెల్లి సుందర్ ను ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయతో పాటు ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, సిహెచ్ మాధవి, ఉదయ్ కుమార్, మొగిలి, కె.మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, రమాదేవి, స్వప్న , క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, జూనియర్ అసిస్టెంట్ జాహేద్ లు ఘనంగా సన్మానించారు. గంగాధర్ ను లింగాపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, కిషన్ సింగ్, శ్రీహరి, హైస్కూల్ ఉపాధ్యాయులు అబ్దుల్ సలీం, జయశ్రీ, రమణయ్య, సురేష్ ,ఇంద్ర కర్ణాకర్ రెడ్డి, పరమేశ్వర్, పద్మ, వీరస్వామి తదితరులు అభినందించి సత్కరించారు.

## పోచమ్మ ఆలయంలో వినాయకుడికి పూజలు



నర్సంపేట సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని పదో వార్డులో పోచమ్మ ఆలయంలో విఘ్నేశ్వరునికి మూడవరోజు మారేడు బిల్వ దళం మాలలతో పూజలు, అర్చనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, వేద పండితులు నిశాంత్ శర్మ ,దంపతులుతాళ్ళపెల్లి కళ్యాణి సతీష్, నాగిశెట్టి ప్రణీత ప్రవీణ్ ,రావిల్ల ప్రభాకర్ పద్మజ , ఎదురబోయిన మౌనిక నవీన్ , కంప సునీత సమ్మయ్య, రమరాజు , భక్తులు,వార్డు ప్రజలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.